క్లుప్తంగా

వైద్యాధికారులకు పదోన్నతి


డాక్టర్ పవన్


డాక్టర్ నాయక్

దెందులూరు: దెందులూరు సీహెచ్‌సీలో విధులు నిర్వహిస్తున్న వైద్యాధికారులు పవన్, నాయక్‌లకు డిప్యూటీ సివిల్ సర్జన్లుగా పదోన్నతి లభించింది. ఈ మేరకు ప్రభుత్వం లిఖితపూర్వక నియామక ఆదేశాలు జారీ చేసింది. పవన్‌ను తూర్పుగోదావరి జిల్లా డి.గన్నవరం బదిలీ చేశారు. నాయక్‌ను పాలకొల్లు బదిలీ చేశారు. వీరిద్దరిని సీహెచ్‌సీ సూపరింటెండెంట్ సుందర్ కుమార్, వైద్యులు శాలిని, అరవింద అభినందించారు.

ఎయిడ్స్‌పై అవగాహన తప్పనిసరి


ఎయిడ్స్‌పై అవగాహన కల్పిస్తున్న ప్రాజెక్టు మేనేజర్ శిరీష

దెందులూరు: హెచ్ఐవీ ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరికీ అవగాహన తప్పనిసరి అని ప్రాజెక్టు మేనేజర్ కె.శిరీష అన్నారు. మంగళవారం కొవ్వలి ఉన్నత పాఠశాల ప్లస్‌లో ప్రధానోపాధ్యాయులు శర్మ అధ్యక్షతన అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ మేనేజర్ శిరీష మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి సంక్రమణ, వ్యాప్తిపై అవగాహన కల్పించారు. ఎయిడ్స్ రాకుండా ఎటువంటి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో రామకృష్ణ, ఎస్.రమాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా అన్నసమారాధన


అన్నసమారాధన నిర్వహిస్తున్న దాతలు

పెదపాడు: అప్పనవీడులోని అభయాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం పురస్కరించుకుని అన్నదానం నిర్వహించారు. 300 మంది భక్తులు పాల్గొన్నారు. హనుమాన్ జంక్షన్‌కు చెందిన మిట్టపల్లి వెంకట చలపతిరావు, పద్మలలితా దంపతులు అన్నదానానికి సహకారం అందించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దాతలను స్వామి వారి శేష వస్త్రాలతో సన్మానించారు.

భూసారాన్ని పెంపొందించాలి


రైతులకు సలహాలు సూచనలు ఇస్తున్న ఏఓ శ్రీనివాసరాజు

దెందులూరు: రైతులు భూసారం, అధిక దిగుబడులు ప్రాధాన్యతా అంశాలుగా వ్యవసాయం చేయాలని మండల వ్యవసాయ శాఖ అధికారి ఎల్.శ్రీనివాసరాజు అన్నారు. మంగళవారం చల్ల చింతలపూడిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. అధికంగా ఎరువులను వాడితే భూసారానికి ఇబ్బంది కలుగుతుందన్నారు. వ్యవసాయ శాఖ సూచనలు సలహాలు పాటించి రైతులు మీద పంటల సాగు విషయంలో ముందుకు సాగాలని సంతృప్తికరమైన దిగుబడును పొందాలన్నారు.

బ్రిడ్జి పనులతో తప్పని తిప్పలు

ఉంగుటూరు: నారాయణపురం బ్రిడ్జి మరమ్మతులతో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదు. కాలువ దాటడానికి ప్రత్యామ్నాయం మార్గం చూపకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో పాలకులను విమర్శిస్తున్నారు. నాలుగు రోజులు నుంచి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసరమైన వారు కాలువ దాటాల్సి వస్తే చేబ్రోలు బ్రిడ్జి దాడి పనులు పూర్తి చేసుకోవాల్సి వస్తోంది. ప్రధానంగా పాదాచారులు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రత్యామ్నాయం చూపి మరమ్మతులు చేస్తే బాగుంటుందంటున్నారు.

నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాలి

భీమడోలు: విద్యార్థి దశ నుంచి నైపుణ్యాభివృద్ధి లక్ష్యాలపై దృష్టి సారిస్తే ఉన్నత స్థితికి చేరుకుంటారని జిల్లా జాబ్ మేనేజర్ ఎం.సురేష్ అన్నారు. భీమడోలు శ్రీవేంకటేశ్వర జూనియర్, డిగ్రీ కళాశాలలో మంగళవారం యువతులకు కిశోర వికాసం 2.0 కార్యక్రమంలో భాగంగా సంకల్ప మిషన్ శక్తి కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భీమడోలు సెక్టార్ సూపర్‌వైజర్ ఎం.రూపాదేవి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా జాబ్ మేనేజర్ ఎం.సురేష్ మాట్లాడారు. కళాశాల మహిళా అధ్యాపకురాలు,అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతుల పక్షాన 'అన్నదాత పోరు'


దెందులూరు నుంచి అన్నదాత పోరు కార్యక్రమానికి వెళుతున్న మాజీ ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, నాయకులు


కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి


భీమడోలు నుంచి ఏలూరు తరలి వెళుతున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు

మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి

దెందులూరు: వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి యూరియా బ్లాక్ మార్కెట్‌పై అన్నదాత పోరు పిలుపునివ్వడంతో ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి, ఇన్‌చార్జి మంత్రులు సమీక్షలు, తనిఖీలు చేశారని మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి అన్నారు. మంగళవారం ఏలూరు అశోక్ నగర్‌లోని ఆయన కార్యాలయం వద్ద మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు రైతు పోరు కార్యక్రమాన్ని దెందులూరు నియోజకవర్గం 4 మండలాల వైఎస్సార్‌సీపీ అన్ని విభాగాల నాయకులు కార్యకర్తలు, రైతులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి మాట్లాడుతూ జింకు కొంటేనే యూరియా ఇస్తామని చెబుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేయడం ఎంతో బాధనిపించిందన్నారు. గతంలో ఎప్పుడూ ఈ పరిస్థితి లేదన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో రైతును రాజుగా చూశారన్నారు. పంటలకు ముందుగానే పెట్టుబడి సాయం వారి బ్యాంకు ఖాతాలకు జమ చేయడమే కాకుండా ఎరువులు పురుగు మందులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఐదేళ్ల పాటు ప్రజారాజ్యంగా పాలన సాగించారన్నారు. రైతును రాజులు చేస్తామని ఎన్నికల ముందు చెప్పినట్టుగానే వ్యవసాయానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుసంధానం చేసి గ్రామ గ్రామాన రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల పట్ల వ్యవసాయం పట్ల వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి ఉన్న విధానాన్ని దేశమంతా తెలియజేశారన్నారు. అందుకు భిన్నంగా నేడు కూటమి ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం లేదన్నారు. సొసైటీల వద్ద రైతులు యూరియా కోసం క్యూలు కట్టడం చాలా బాధగా ఉందన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతులను గౌరవంగా చూడాల్సింది పోయి యూరియా కోసం క్యూలో నిలబెట్టిన కూటమి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. అబ్బయ్య చౌదరి కార్యాలయం నుంచి ఏలూరు ఫైర్ స్టేషన్ వద్ద మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వద్దకు వెళ్లి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదాత పోరు కార్యక్రమంలో పాల్గొని ఏలూరు ఆర్‌డీఓ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని జిల్లా నాయకులతో కలిసి అందజేశారు. కార్యక్రమంలో వడ్డీల కార్పొరేషన్ రాష్ట్ర మాజీ చైర్మన్ ముంగర సంజీవ్ కుమార్, జిల్లా జెడ్పీ వైస్ చైర్మన్ పెనుమాల విజయ్‌బాబు, దెందులూరు ఏఎంసి మాజీ చైర్మన్ అప్పన ప్రసాద్, పార్టీ ఎస్సీ సెల్ ఏలూరు జిల్లా అధ్యక్షులు తేరా ఆనంద్, ఏలూరు జడ్పీటీసీ మండల సరస్వతి కొండలరావు, దెందులూరు జడ్పీటీసీ నిట్టా లీలా నవకాంతం, ఎంపీపీ బత్తుల రత్నకుమారి, తాతా రమ్యశ్రీ, సర్పంచులు సునీత, నవ్య, రఘు, ప్రభుదేవా, పార్టీ ఉపాధ్యక్షులు మేక లక్ష్మణరావు, రాష్ట్ర కార్యదర్శి తొత్తడి వేదకుమారి, బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముదుగురు సూర్యనారాయణ, గ్రీవెన్స్ సెల్ రాష్ట్ర కార్యదర్శి కట్టా ఏసుబాబు, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి నిట్ట గంగరాజు, దెందులూరు నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు మట్ట రమా శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఆళ్ళ సతీష్ చౌదరి, డిబిఆర్‌కే చౌదరి, కాటి సుధాకర్, బల్ల విజయకుమార్, గొల్ల కిరణ్, చల్లా మేరీ రాజు, దెందులూరు వైస్ ఎంపీపీ వేమూరి జితేంద్ర, రాష్ట్ర మాజీ డైరెక్టర్లు పల్లెం ప్రసాద్, ప్రభాకర్‌రావు, నాయకులు పాకలపాటి శ్రీనివాసరావు, గంట పండు, గుంపుల ఇస్రాయేలు, తొత్తడి కృష్ణ చందు పాల్గొన్నారు.

రైతు పోరుకు తరలిన వైఎస్సార్ సీపీ నాయకులు

ఉంగుటూరు: యూరియా కొరత, రైతుల ఇబ్బందులపై ఏలూరులో నిర్వహించిన శాంతియుత పోరుకు ఉంగుటూరు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. ఉంగుటూరు మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ రాష్ట్ర సలహా సభ్యులు పుప్పాల వాసుబాబు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు. నిడమర్రు, గణపవరం, ఉంగుటూరు మండలం నాయకులు కై కరం చేరుకుని ఇక్కడి నుంచి తరలి వెళ్లారు. మూడు మండలాల నాయకులు ఉంగుటూరు మండల పార్టీ అధ్యక్షుడు మరడ మంగరావు, వైఎస్సార్ సీపీ నాయకులు యెలిశెట్టి పాపారావు బాబ్జి, పుప్పాల గోపి, కరణం బుజ్జి, కొరిపల్లి శ్రీను, పెనుగొండ బాలకృష్ణ, కె.సోమరాజు, సయ్యద్ బాబ్జి, అర్ధవరం రాము తదితరులు తరలివెళ్లిన వారిలో ఉన్నారు.

రైతుల ఉసురు తగలడం ఖాయం


ఉంగుటూరు నుంచి మాజీ ఎమెల్యే వాసుబాబు ఆధ్వర్యంలో తరలివెళుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

భీమడోలు: కూటమి పాలనలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై తమ గళాన్ని విప్పేందుకు ఏలూరులో తలపెట్టిన అన్నదాత పోరు కార్యక్రమానికి భీమడోలు మండలం నుంచి రైతులు, వైఎస్సార్ సీపీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపుతో రైతులు ప్రతి గ్రామం నుంచి స్వచ్ఛందగా కదిలి ఏలూరు చేరుకున్నారు. అన్ని గ్రామాల నుంచి భీమడోలు చేరుకున్న రైతులు, వైఎస్సార్ సీపీ నాయకులు ఉంగుటూరు మాజీ ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబుకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమమే లక్ష్యంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలన సాగించారని, అన్నదాతలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి రైతును రాజును చేసిన ఘనత జగనన్నకు దక్కుతుందన్నారు. కూటమి పాలనలో రైతులు ఒక్క బస్తా యూరియా కోసం రోడ్డుపై పడడంతో చేతకాని పాలనకు నిదర్శనమన్నారు. రైతుల ఉసురు తప్పకుండా ఈ కూటమి ప్రభుత్వానికి తగులుతుందన్నారు. అక్కడి నుంచి రైతన్నలకు బాసటగా అన్నదాత పోరు కార్యక్రమానికి ఏలూరు తరలివెళ్లారు. కార్యక్రమంలో ఎంపీపీ రామయ్య, మండల అధ్యక్షుడు రావిపాటి సత్యశ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు రామకుర్తి నాగేశ్వరరావు, రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ కార్యదర్శి ముళ్లగిరి జాన్సన్, జిల్లా అధికార ప్రతినిధులు కందులపాటి శ్రీనివాసరావు, ఇంజేటి నీలిమజూనియర్, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ ఆల్తి శ్రీనివాస్, వివిధ విభాగాల కన్వీనర్లు పసుపులేటి సత్యనారాయణ, అంబటి నాగేంద్ర ప్రసాద్, పాము మాన్‌సింగ్, ఎంపీటీసీ గంటా శ్రీనివాసరావు, ఆల్తి గోపి, నాయకులు పచ్చా బాబి, సకల గోవింద్, కె.గోపి, ఆల్తి సురేష్, కె.రవికుమార్, కూరపాటి రవి పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశంలో సమస్యల ఏకరువు


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి

ఉంగుటూరు: మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు పలు సమస్యలపై ఏకరువు పెట్టారు. పదో తరగతి ఫలితాల్లో 95 శాతం తగ్గకుండా తీసుకు రావడానికి కృషి చేయాలని ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి అన్నారు. మంగళవారం ఉంగుటూరు మండల పరిషత్ సమావేశం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ గతంలో నాడు-నేడు భవనాల నిర్మాణం పూర్తయిందని, ఉపాధ్యాయలు ఫలితాలు మెరుగునకు కృషి చేయాలన్నారు. ఎంపీటీసీలకు రావాల్సిన గౌరవ వేతనం విడుదల చేయాలన్నారు. ఎంపీడీవో రాజ్‌మనోజు మాట్లాడుతూ డిసెంబర్‌లో పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయనున్న నేపథ్యంలో నిధులు అన్నీ ఖర్చు చేసే ప్రణాళికలు తయారు చేయొద్దన్నారు. గ్రామ పంచాయితీలకు భవనాలు పూర్తి కాక ఇబ్బందులు పడుతున్నామని కాకర్లమూడి సర్పంచి వెంకట్రావు, వీపీ పురం సర్పంచి అప్పారావు సమావేశం దృష్టికి తెచ్చారు. త్వరితగతిన పూర్తి చేస్తామని పంచాయతీరాజ్ ఏఈ కృష్ణ మోహన్ సమాధానమిచ్చారు. సగం రేటుకే అదనపు విద్యుత్ లోడులకు అనుమతి ఇస్తున్నామని ఏఈ వేణు తెలిపారు. రహదారి పటిష్ఠం చేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని ఉప్పాకపాడు ఎంపీటీసీ ఇంటి మంగరాజు కోరారు. వైఎస్సార్ కాలనీలో బోరు వేయాలని చేబ్రోలు సర్పంచి రందే లక్ష్మీ సునీత కోరారు. అధిక వర్షాలకు 482 ఎకరాలు దెబ్బతిన్నాయని 665 మంది రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఏవో ప్రవీణ కుమార్ అన్నారు. మండలానికి 1800 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా కేవలం 850 టన్నులు మాత్రమే వచ్చిందని ఏవో వివరించారు. పాస్ పుస్తకాలకు ఆధార్ సీడింగ్ తప్పనిసరిగా చేయించుకోవాలని తహసీల్దార్ ప్రసాద్ తెలిపారు. ఇరిగేషన్ ఏఈ సుధారాణి, హౌసింగ్ ఏఈ సతీష్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శ్రీలక్ష్మి, బాదంపూడి ఎంపీటీసీ తప్పెట్ల వరలక్ష్మి, ఎంపీటీసీలు దేవదాసు విజయనిర్మల, దండమూడి ఉషారాణి, రాయిలక్ష్మి, మనసాల నాగమణి తదితరులు సమస్యలను ఏకరవు పెట్టారు. కార్యక్రమంలో సర్పంచులు బందారు సింధు, మిద్దే గంగమ్మ, ఎంఈవో-2 సాయి బాబా, డాక్టర్ మానస తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహాల తనిఖీ


రికార్డులను పరిశీలిస్తున్న తహసీల్దార్ రమాదేవి


భీమడోలు: భీమడోలు, పూళ్ల గ్రామాల్లోని బాలికల వసతి గృహాలను మంగళవారం రాత్రి భీమడోలు తహసీల్దార్ బి.రమాదేవి ఆకస్మిక తనిఖీ చేశారు. వసతి గృహాల్లోని విద్యార్థుల వసతులను ఆమె పరిశీలించారు. భీమడోలులోని బాలికల వసతి గృహం, ఆనంద నిలయాల్లోని 85 మంది విద్యార్థులనుంచి సౌకర్యాలపై ఆరా తీశారు. తాగేందుకు అవసరమైన మంచి నీరు సరఫరా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని బాలికలు తహసీల్దార్ దృష్టికి తీసుకొచ్చారు. మరుగుదొడ్ల డోర్లు పాడై ఉండడం తదితర అంశాలను పరిశీలించారు. బాలికలకు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు వారికి చేరేందుకు వార్డెన్లు కృషి చేయాలని తహసీల్దార్ సూచించారు. కార్యక్రమంలో సీఎస్ డీటీ భరత్ కుమార్, వీఆర్వో వీర ప్రతాప్, వార్డెన్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

దళితుల సమస్యలను పరిష్కరించాలి


నిట్టా గంగరాజు దంపతులను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

దెందులూరు: దళిత సమస్యలను ఐకమత్యంగా పరిష్కరించాలని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన నిట్టా గంగరాజు, మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి కోరారు. మంగళవారం ఆయన కార్యాలయంలో ఇటీవల రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన గంగరాజు సతీమణి, దెందులూరు జెడ్పీటీసీ నిట్టా లీలా నవకాంతాలను అబ్బయ్య చౌదరి సత్కరించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తొత్తడి వేదకుమారి, పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు తేరా ఆనంద్, పార్టీ జిల్లా కార్యదర్శి డీబీఆర్‌కే చౌదరి, ఎంపీపీ బత్తుల రత్నకుమారి, వైఎస్సార్ సీపీ నాయకులు బత్తులఏసు రాజు, బోదుల స్వరూప్, సనిపల్లి రామకృష్ణ, గుంపుల ఇశ్రాయేలు, రవి, కె.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

దళితులపై దాడికి మాల మహానాడు నిరసన


అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న మాలమహానాడు అధ్యక్షుడు

దెందులూరు: ఉండి నియోజకవర్గం సీసలి దళిత పేటలో దళితులపై అగ్రవర్ణాల దాడిని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా మాల మహానాడు అధ్యక్షులు గొల్ల కిరణ్ ఖండించారు. మంగళవారం కొవ్వలిలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మాల మహానాడు నాయకులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. వారంలోనే రెండుసార్లు రెండు చోట్ల మాల కులస్తులపై అగ్రవర్ణాల దాడి చేసిన దళిత ప్రజాప్రతినిధులు మౌనంగా ఉండడం బాధాకరమన్నారు. నిరసన కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు ఏలూరు సుధాకర్, గొల్ల సాయి, గొల్ల మణి, బట్టు అభిషేక్, సీహెచ్ సీతయ్య, గొల్ల సుధాకర్ పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో వ్యక్తికి జైలు

భీమడోలు: మద్యం సేవించి వాహనం నడిపిన ముద్దాయికి 20 రోజుల జైలు శిక్ష విధిస్తూ మంగళవారం ఏలూరు ఫస్ట్ స్పెషల్ జ్యుడీషియల్ జడ్జి తీర్పునిచ్చారు. వివరాల్లోకి వెళితే.. భీమడోలులో రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా భీమడోలు సీఐ యూజే విల్సన్, ఎస్సై వై.సుధాకర్ సిబ్బందితో డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ డ్రంక్ అండ్ డ్రైవ్‌లో భీమడోలుకు చెందిన యువకుడు పిల్లి అజయ్ మద్యం సేవించి వాహనాన్ని నడుపుతుండగా గుర్తించి, ఆతడిపై కేసు నమోదు చేశారు. అనంతరం ఏలూరులోని కోర్టులో హాజరు పర్చగా జడ్జి కేవీఆర్ మహేశ్వరి ముద్దాయికి 20 రోజుల జైలు శిక్ష విధించినట్లు ఎస్సై వై.సుధాకర్ తెలిపారు.

ఘనంగా ఆరోగ్య మాత ఊరేగింపు


ఆరోగ్య మాతను ఊరేగిస్తున్న సంఘు పెద్దలు

దెందులూరు: వేగవరం ఆర్‌సీఎం చర్చి ఫాదర్ ఎల్.మోజెస్ ఆధ్వర్యంలో ఆరోగ్య మాత ఊరేగింపు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. టవర్ వద్ద నుంచి ఊరేగింపు బయలుదేరి డీఎల్‌సీ సెంటర్, ఆర్‌సీఎం చర్చి, వేగవరం, మసీదుపాడు క్రాస్ మీదుగా ఊరేగింపు నిర్వహిచారు. కార్యక్రమంలో సిస్టర్లు, సంఘు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

నేడు పీఏఐపై శిక్షణ తరగతులు

నిడమర్రు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం పంచాయతీ అడ్వాన్స్‌మెంట్ ఇన్‌డెక్స్ (పీఏఐ)పై ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో విజయకుమారి తెలిపారు. ఈ శిక్షణ ఉదయం 9.30 నుంచి 5 గంటల వరకూ ఉంటుందన్నారు. గ్రామ పంచాయతీల సామాజిక, ఆర్థిక అభివృద్ధి అంశాలపై శిక్షణ ఉంటుందన్నారు. ఈ శిక్షణకు మండల పరిషత్ సభ్యులు, సచివాలయ కార్యదర్శులు, డిజిటల్ సహాయకులు తప్పనిసరిగా హాజరవ్వాలన్నారు.

15 నుంచి ఉపాధ్యాయుల రణభేరి

చింతలపూడి: ఉపాధ్యాయుల డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 15 నుంచి 19 వరకూ రణభేరి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రవికుమార్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం చింతలపూడిలో రణభేరీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ డిమాండ్లు నెరవేరని పక్షంలో ఈ నెల 25న విజయవాడలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పురేటి శ్రీనివాసరావు, దామోదర్, ప్రేమ్ కుమార్, లక్ష్మణరావు, ఆర్.శేఖర్, కంచర్ల బుచ్చిబాబు, చెంచెంరాజు, రామాంజిబాబు, అవినాష్, శ్రీనివాసరావు, హేమ్లా నాయక్, కష్ణ, చింతలపూడి, టీ. నరసాపురం సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

జంగారెడ్డిగూడెం: మండలంలోని వేగవరం సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. స్టేషన్ రైటప్ పి.బాబూరావు తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని చిన్నవారిగూడేనికి చెందిన బొడ్డపాటి బుచ్చిబాబు పట్టణంలో ఒక రెస్టారెంట్‌లో కుక్‌గా పనిచేస్తున్నాడు మంగళవారం మధ్యాహ్నం విధులు ముగించుకుని తన స్నేహితుడితో మోటార్ సైకిల్‌పై చిన్నవారిగూడెం వెళుతున్నాడు. వేగవరం వచ్చేసరికి ఎదురుగా వస్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో బుచ్చిబాబుకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో అతడికి స్థానిక ఆసుపత్రిలో చికిత్స చేయించి, మెరుగైన వైద్యం కోసం ఏలూరు తరలించగా, అక్కడి నుంచి విజయవాడ తరలించారు. దీనిపై ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసినట్లు బాబూరావు తెలిపారు.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గుండుగొలను బ్రాంచి, డి.నెం.1/156, మెయిన్ రోడ్డు, గుండుగొలను, భీమడోలు మండలం, ఏలూరు జిల్లా, ఏపీ-534427.
"CENTRAL" TO YOU SINCE 1911

SARFAESI చట్టం క్రింద డిమాండ్ నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ (3)తో చదువబడే, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ లోని సెక్షన్ 13(2) క్రింద దిగువ వివరించబడిన ఋణగ్రహీత / హామీదార్ల అభ్యర్థన మేరకు బ్యాంకు పేరున సెక్యూరిటీ ఇంటరెస్ట్ క్రియేట్ చేస్తూ వివిధ ఆస్తులపై ఆర్థిక సహకారం ద్వారా ఆయా సమయాలలో వివిధ ఋణసదుపాయాలను సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గుండుగొలను బ్రాంచ్ మంజూరు చెయ్యడం జరిగింది. [illegible]

వ.నెం.1: ఋణగ్రహీత పేరు: శ్రీ గులివిల్లి అర్జునరావు (ఋణగ్రహీత), తండ్రి: గులివిల్లి సీతారాములు, హెచ్.నెం.4-170, దొళలవారి స్ట్రీట్, గుండుగొలను గ్రామము, భీమడోలు మండలం, ఏలూరు జిల్లా-534427. శ్రీమతి గులివిల్లి [illegible] (సహ-ఋణగ్రహీత), భర్త: గులివిల్లి అర్జునరావు, హెచ్.నెం.4-170, దొళలవారి స్ట్రీట్, గుండుగొలను గ్రామము, భీమడోలు మండలం, ఏలూరు జిల్లా-534427. హామీదారు: శ్రీ గోలి [illegible], తండ్రి: గోలి రామారావు, ఇంటి నెం. 1-39, [illegible] వారి వీధి, గుండుగొలను గ్రామము, భీమడోలు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా-534427.
డిమాండ్ నోటీసు తేది: 03-09-2025
సదుపాయ స్వభావం: Cent Home Loan A/c No: 4064017126
NPA తేది: 02-09-2025. బకాయిసొమ్ము: రూ.11,41,672.50 (అక్షరాల పదకొండు లక్షల నలభై ఒక్క వేల ఆరు వందల డెబ్బై రెండు రూపాయలు మరియు యాభై పైసలు మాత్రమే) మరియు వర్తించే వడ్డీ రేటు/ల ప్రకారము తదుపరి వడ్డీ.
స్థిరాస్తి యొక్క వివరములు:
సర్వే నెం./ఖాతా నెం./ఇంటి నెం: ఆర్.యస్.నెం. 230/35
విస్తీర్ణము/స్థలము యొక్క ఏరియా/భవనము: 60 చ.గ.ల విస్తీర్ణము
లొకేషన్ సబ్ జిల్లా / రెవెన్యూ డిస్ట్రిక్ట్ / గ్రామము / మునిసిపాలిటీ మొ॥: గుండుగొలను గ్రామము, భీమడోలు (మం), భీమడోలు (యస్‌ఆర్‌ఓ), పశ్చిమ గోదావరి జిల్లా.
హద్దులు: తూర్పు: గులివిల్లి సీతారాములు యొక్క స్థలము; దక్షిణం: రాజా వీధి; పడమర: రాజా వీధి; ఉత్తరం: గులివిల్లి దుర్గారావు యొక్క ఆస్తి.

పైన తెలిపిన ఋణగ్రహీతలు/ హామీదారులు అయిన మీరు ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా SARFAESI చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద [illegible]

తేది: 03.09.2025, ప్రదేశము: గుండుగొలను సం/- అధీకృత అధికారి, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

